ప్రజాశక్తి

Vol. 2, no. 60

(Mar. 5, 1947)

బెజవాడ, 1947

Prajāśakti

Vol. 2, no. 60

(Mar. 5, 1947)

Bejavāḍa, 1947

Record no. 683

Regd. No. 4486 — 4 పేజీలు అణా

ప్రజాశక్తి

కమ్యూనిస్టు దిన పత్రిక

సంపుటి 2] బెజవాడ 5—3—47 బుధవారం [సంచిక 60

పెదప్రోలులో 12 గురి అరెస్టు

చల్లపల్లి, మార్చి 3

నిన్న చల్లపల్లి సబిన్స్పెక్టరు రిజర్వుదళంతో పెదప్రోలు గ్రామంపై దాడిచేసి అల్లంశెట్టి నారాయణస్వామి వగైరా 12 మంది రైతులను అరెస్టుచేసి లారీలో తీసుకుపోయారు. వారి యిళ్ళవద్దనున్న వలలుకూడ తీసుకుపోయారు.

ఏలూరు జూట్ కార్మికుల [illegible]

ఏలూరు, మార్చి [illegible]

ఏలూరులోని జూట్ మిల్లు కార్మికులు [illegible] 9 వందలమంది నేటివుదయం [illegible] ప్రారంభించారు. కార్మికులందరూ [illegible] చేరారు. పరిస్థితులు కొంతంగా [illegible]

నిజమైన స్వాతంత్ర్యాన్ని నిరాకరిస్తున్నారు

వలసదేశాల్లో ఆంగ్లో అమెరికన్ కుటిలనీతి

కమ్యూనిస్టు మహాసభలో ప్రధాన తీర్మానం

లండన్, మార్చి 3

లండనులో జరుగుతున్న బ్రిటిష్ సామ్రాజ్య దేశాల కమ్యూనిస్టు మహాసభ ఈవేళ ప్రధాన రాజకీయ తీర్మానం చేసింది.

"బ్రిటిష్, అమెరికన్ సామ్రాజ్యవాదులు పాలస్తీనా, అరబ్బుదేశాలు, ఇండియా, మలయా, దూరప్రాచ్య దేశాల్లో ముఖ్యమయిన మిలిటరీ కేంద్రాలను నిర్మిస్తూ సోవియటు, తదితర ప్రజాస్వామిక దేశాలపై దెబ్బతీయడానికి మరొక ప్రపంచ యుద్ధాన్ని ప్రారంభించడానికి కావలసిన సన్నాహాలన్నీ కొనసాగిస్తున్నారు," అని ఈ తీర్మానం ఖండించింది.

"వలసదేశ ప్రజలు. మునుపెన్నడూ కని విని ఎరుగని స్థాయిలో సాగిస్తున్న స్వాతంత్ర్య పోరాటాన్ని ఈ మహాసభ అభినందిస్తుంది.

"బ్రిటిష్ ప్రభుత్వం ఇండియా, బర్మా దేశాల స్వాతంత్ర్యాన్ని అంగీకరించక పోవటాన్ని, మలయాపై ఒక నిరంకుశ రాజ్యాంగాన్ని రుద్దటాన్నీ ఈ మహాసభ ఖండిస్తుంది.

"ఆ దేశాల్లోని స్వాతంత్ర్యోద్యమాలను దారుణంగా అణచడంకోసం బ్రిటిష్ సేనలను ఉపయోగించడాన్ని ఈ మహాసభ ఖండిస్తుంది" అని ఈ తీర్మానం తెలిపింది.

"బ్రిటిష్, అమెరికన్ సామ్రాజ్యవాదులు తమ పెత్తనాన్ని నిలబెట్టుకోడానికీ, ఇంకా విస్తరించుకోడానికి అన్ని రంగాల్లో మా కుట్రలు సాగిస్తున్నారు. వలసదేశ ప్రజలకు స్వాతంత్ర్యం దక్కనీయకుండా రాజకీయ సన్నాహాలు పన్నుతున్నారు" అని ఈ తీర్మానం వివరించింది.

(తీర్మానం పూర్తిగా రాలేదు.)

మిత్రరాజ్యసమితి విషయంలో వారవలంబించిన వైఖరి చాల ప్రశంసనీయము" అని అధికారి అన్నాడు.

"కాని, కమ్యూనిస్టులపైనా, కార్మికోద్యమంపైనా తనకొద్దీ, పోయిపోయి సామ్రాజ్య కౌగిలిలో పడుతూన్నవారు కొందరు తాత్కాలికప్రభుత్వంలో వున్నారు. విషాకరమైన వీరిదోరణిని [illegible] నెహ్రూ పండితుడు గట్టిగా ప్రయత్నించడంలేదు. నెహ్రూ పండితునిలోని ఈ బలహీనతను 65 వేల మంది భారతీయ కమ్యూనిస్టులం ఆక్షేపిస్తున్నాం."

పైతీర్మానం ఏకగ్రీవంగా ఆమోదింపబడింది.

భారత కమ్యూనిస్టులపై నిర్బంధ విధానం

మహాసభలో ఖండన

లండన్, మార్చి 2

ఇండియాలో వివిధప్రాంతాల్లో కమ్యూనిస్టు కార్యాలయాలపై జరిగిన దాడులనూ, కార్మిక, రైతు, కమ్యూనిస్టు ఉద్యమాలపై ప్రారంభమైన నిర్బంధవిధానాన్నీ, అరెస్టులనూ ఖండిస్తూ ఫిల్ పిరాటిన్ (పార్లమెంటులో కమ్యూనిస్టు సభ్యుడు) సామ్రాజ్య దేశాల కమ్యూనిస్టు మహాసభలో ఈవేళ ఒక తీర్మానం పెట్టాడు. 'పీపుల్స్ ఏజ్' పై కేసును ఉపసంహరించేలా చేయవలసిందని ఈ తీర్మానం బ్రిటిష్ ప్రభుత్వాన్ని కోరింది.

తీర్మానంపై మాట్లాడుతూ ఫిల్ పిరాటిన్, బ్రిటిష్ ప్రభుత్వం వలసదేశాల చుట్టూ ఒక ఇనుప తెరను దించిందన్నాడు. అక్కడ జరుగుతూన్న ఘటనలను బ్రిటిష్ ప్రజలకు తెలియనీయకుండా చేస్తున్నదని ఖండించాడు. "బ్రిటిష్ ప్రభుత్వం సాగిస్తున్న ఘాతుక చర్యలన్నిటికీ బాధ్యతను ఇతరులమీద రుద్దుతూంది" అని తీవ్రంగా విమర్శించాడు.

[illegible] అధికారి, ఈ తీర్మానంపై మాట్లాడుతూ. తాత్కాలిక కేంద్రప్రభుత్వం గురించి ప్రసంగించాడు. "భారత జాతీయోద్యమంలో నెహ్రూపండితుడు చాల ప్రముఖనాయకుడు. వారి విదేశాంగవిధానము

పేకమిషన్ రిపోర్టు వెంటనే ప్రకటించాలి

శ్రీ గురుస్వామి ప్రకటన

బొంబాయి, మార్చి 3

జి. ఐ. పి. రైల్వే ఎక్కౌంట్సు స్టాఫ్ యూనియన్ సమావేశంలో మాట్లాడుతూ అఖిలభారత రైల్వేమెన్స్ ఫెడరేషన్ కార్యదర్శి శ్రీగురుస్వామి ఎమ్. ఎల్. ఏ. గారు ఈ విధంగా చెప్పారు.

"పేకమిషన్ యిచ్చిన సలహాలు ఏలాగ వుండనీయండి, వాటిని వెంటనే ప్రకటించాలి. న్యాయంచెప్పకుండా ఆలస్యంచేయడం, నిరాకరించడం రెండూ ఒక్కటే."

7 వేలమంది పట్వారీల సమ్మె

లాహోర్, మార్చి 3

పంజాబు రాష్ట్రంలోని 9200 మంది రివెన్యూ పట్వారీలలో 7 వేలమందికిపైగా ఫిబ్రవరి 25 నుండీ సమ్మె చేస్తూన్నారు. వారిలో 258 గురిని సస్పెండు చేశారనీ, ఒకరిని డిస్మిస్ చేశారనీ, 5 గురిని అరెస్టు చేశారనీ తెలుస్తూంది.

భారతసమస్యపై బ్రిటన్ ఇప్పుడేమీ తేల్చదు

కొత్తవైస్రాయి పాతబడాలటి

లండన్ అధికారవర్గాల ధోరణి

లండన్, మార్చి 3

ఏదో స్వతంత్రం ఇచ్చేస్తున్నట్టుగానటించి దేశాన్ని ముక్కలుచేసిగాని,ఏకంగాకాని తమ సైనిక పెత్తనం క్రిందనే ఉంచుకోవాలన్న బ్రిటిష్ ప్రకటన అంతర్యం కొంత కొంత బయటపడుతున్నది.

బ్రిటిష్ సేనలు భారతదేశాన్ని ఎప్పుడు ఖాళీచేస్తాయని అడిగిన ప్రశ్నలకు, ప్రభుత్వ సభ్యులు ఖచ్చితంగా సమాధానం చెప్పలేకపోయారు. కన్సర్వేటివ్‌లు అడిగిన ప్రతి ప్రశ్నకూ ఇంకా వివరాలు చెప్పలేనంటూ లాడెన్సు తప్పించుకున్నాడు. స్వతంత్రం ప్రకటించడమే నిజమయితే ఈ డొంక తిరుగుడు సమాధానాలెందుకు ?

ఈరోజు రాయిటర్ విలేఖరిమరోవార్తనంపుతున్నారు : భారతదేశానికి అధికారం అప్పగించే విషయమై కొన్ని నెలలవరకు ఏమీ తేలదని లండన్‌లోని అభిజ్ఞవర్గాలవల్ల తెలుస్తున్నదట.

మొట్టమొదట భారతదేశంలోని రాజకీయ పార్టీలు, అట్లీ ప్రకటన విషయమై ఎలాంటి దృక్పథం తీసుకుంటాయో బ్రిటన్ గమనిస్తుందట. తర్వాత కొత్త వైస్రాయి ఇండియాలో అధికారం స్వీకరించి, సంగతి సందర్భాలన్నీ కనుక్కొని బ్రిటన్‌కు సలహా ఇచ్చేవరకు ఆగాలి. అంటే అందుకు కొన్ని నెలలైనా వ్యవధి అవసరమట.

కొత్తవైస్రాయి మౌంట్ బాటన్ మార్చి 22 న భారత దేశానికి వస్తాడు, ఇతనితో పాటు చర్చిల్‌కు పరమ మిత్రుడైన జనరల్ ఇస్మేకూడ వస్తాడు. వీరెలాంటి ధోరణితో పనిచేస్తారనేది వేరే చెప్పనక్కరలేదు.

అప్పుడే అట్లీ ప్రకటన ఫలితంగా పార్టీల పోటీలు ఎక్కువయ్యాయి. కొత్త రాష్ట్రాలలో అధికారాన్ని అదిగమించేందుకు ఉన్న ప్రభుత్వాలను తొలగించేందుకు ప్రయత్నాలు సాగుతున్నవి.

బుధవారం రాత్రి కామన్సుసభలో భారత సమస్యపై చర్చ ప్రారంభమవుతుంది. అట్లీ ప్రకటనను ఆమోదించాలని ప్రభుత్వం ఒక తీర్మానం తెలుస్తుంది.

కన్సర్వేటివ్ ముఠా ఇందుకొక సవరణ ప్రతిపాదిస్తున్నారు. ఒక సంవత్సరం భారత రాజ్యాంగచట్ట నిర్మాణానికి గడువుచాలదని, మైనారిటీలకు బ్రిటన్ ఇచ్చిన వాగ్దానాలను, తన సివిల్‌సర్వీస్ ఉద్యోగుల రక్షణను గమనించకుండా ఆఖరు తేదీని నిర్ణయించడం సరికాదని ఆ సవరణలో ఉన్నది.

కామన్సులో లేబర్‌పార్టీ బలం ఎక్కువ గనుక వోటింగువచ్చినా ప్రభుత్వ విధానం గెలవవచ్చును. కాని అంత మాత్రంలో అట్లీ ఏదోస్వతంత్రమివ్వనున్నాడనికన్సర్వేటివ్‌లు వద్దంటున్నారని అనుకోరాదు. పార్టీలు భారత దేశాన్ని త్రొక్కిపట్టి, తమ పెట్టుబడిద్వారా ఉరిత్రాడు తగిలించాలనే చూస్తున్నారు. మార్గాలలో వారికి నిభేదమున్నది కాని ఆశయాలు ఒకటే.

సైనిక మంత్రి పదవికి స్టాలిన్ రాజీనామా

మాస్కో, మార్చి 4

స్టాలిన్ సోవియటు ప్రధాన మంత్రిగానే కాకుండా, సైనికశాఖామంత్రిగా కూడా వుండేవాడు. ప్రధానమంత్రిగా నిర్వహించవలసిన బాధ్యతలు చాల ఎక్కువగా ఉన్నాయికొబట్టి సైనికశాఖామంత్రి పదవికి స్టాలిన్ రాజీనామా ఇచ్చాడు.

సైనికశాఖసహాయమంత్రిగాఉండినజనరల్ బుల్గనిన్ స్టాలిన్ స్థానంలో నియమించబడ్డాడు.

పంజాబు పోలీసుకాల్పులు

హిందూ సిక్కుల హర్తాళ్

బ్రిటిష్ ప్రకటన పరిణామం

లాహోర్, మార్చి 4

గోల్‌బాగ్ ప్రాంతంలో స్థానికపాఠశాలలు కళాశాలలోని హిందూ - సిక్కు విద్యార్థులకు పోలీసులకు ముఖాముఖీ యుద్ధం జరిగింది. విద్యార్థులు రాళ్ళు రువ్వటంతోనూ పోలీసులు లాఠీలు, తుపాకులతోనూ, ఒకరి నొకరు ఎదుర్కొన్నారు. రెండువేపులా చాలమంది గాయపడ్డారు.

హైస్కూళ్ళు, కాలేజీలలోని హిందూ, సిక్కు విద్యార్థులు సమ్మెచేసి పాకిస్థాన్ వ్యతిరేక ప్రదర్శనలు ప్రారంభించారు. వారిని చెదరగొట్టడానికై పోలీసులు లాఠీలు ప్రయోగించారు. విద్యార్థులుఎదుర్కొన్నారు. పోలీసులు చాల సేపు కాల్పులు కాల్చారు.

20 మంది విద్యార్థులు గాయపడ్డారనీ, 6 గురు ప్రమాదదశలో వున్నారనీ తెలుస్తూంది.

హర్తాళ్లు, ఊరేగింపులు

కాల్పులవార్తలురాగానే సిక్కు, హిందు, వ్యాపారులు దుకాణాలు కట్టివేశారు. పట్టణం అన్ని భాగాలలోనూ ఊరేగింపులు జరుగుతున్నాయి.

మాందాత్ ప్రకటన

లాహోర్, మార్చి 3

పంజాబ్ అసెంబ్లీ లీగ్‌పార్టీ నాయకుడు ఖాన్ ఇఫ్తికార్ హుస్సేన్‌ఖాన్ (నవాబ్ ఆవ్ మాందాత్) ఈవిధంగా ప్రకటిస్తున్నారు.

"మాలిక్ ఖిజర్‌హయ్యాత్‌ఖాన్ను, ఇతర ముస్లిం ఎమ్. ఎల్. ఏలను లీగులోకి ఆహ్వానిస్తున్నాము.

"పంజాబులో ముస్లిమేతరులపై పెత్తనం చేయాలనే అభిప్రాయం లీగుకు ఎన్నడూ లేదు. పంజాబును సుఖవంతం చేయడానికి అందరి సహకారం కోరుతున్నాము.

"పంజాబ్‌లో ఆర్థిక - సాంఘిక విప్లవం తీసుకురావడానికై సిక్కుల సహకారం సంపాదించడానికి లీగ్ ఎప్పుడు [illegible] స్తుంది.

కాంగ్రెసుతో ఐక్యత

"అఖిలభారత సంస్థలయిన [illegible] న్ను రాష్ట్రాలలో సమిష్టిమంత్రి[illegible] డానికై ఒక ఒప్పందానికి రావ[illegible] త్వరలోనే అన్నిరాష్ట్రాలలోనూ [illegible] ప్రతినిధులతో మంత్రివర్గాలు [illegible] విశ్వసిస్తున్నాము.

"ఇన్నాళ్ళకు పంజాబుచరిత్రలో [illegible] మారు ముస్లింప్రజానీకానికి [illegible] గల పార్టీ అధికారంలోకి వచ్చి[illegible] లోని అన్ని మతాలవారికీ — [illegible] సిక్కులకు—నిమ్నజాతులకు న్యాయం [illegible] ఇవ్వగలదు."

పాకిస్థాన్ వ్యతిరేక దినం జరపండి

పంజాబు కాంగ్రెస్ నాయకుడు [illegible] చంద్ భార్గవ ఎమ్. ఎల్. ఏ. [illegible] జిల్లా కాంగ్రెస్ కమిటీ [illegible] జరిగిన బహిరంగసభలో [illegible] చెప్పారు :

"పాకిస్థాన్ అంటేఅంగీకరించని [illegible] లంతా మార్చి 11 వ తేదీన పాకిస్థాన్ [illegible] రేకదినం జరపాలి. విద్యార్థులు పాఠశాల[illegible] స్కూళ్ళు మానాలి. వర్తకులు కొట్లుమూయా[illegible] బహిరంగసభలు జరపాలి. జాతీయ [illegible] నెగరవెయ్యాలి."

ఆ సభలో అకాలీ నాయకుడు [illegible] తారాసింగ్, అఖిలభారత కాంగ్రెస్ కమి[illegible] సభ్యుడు సర్దార్ ప్రతాప్‌సింగ్ మొదల[illegible] వారు కూడా ఉపన్యసించారు.

"పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా మనం [illegible] యుద్ధం ప్రారంభించాలి" అని తారాసి[illegible] ప్రకటించాడు.

దేశానికి ప్లానింగు అవసరం

పండిత నెహ్రూ ఉపన్యాసం

న్యూఢిల్లీ, మార్చి 4

పండిత నెహ్రూ ఈరోజు భారత వాణిజ్య మండలి వార్షికోత్సవసభలో ఇలా ప్రారంభోపన్యాసం చేశారు :

"నేను ప్రభుత్వ ప్రతిపాదనలను గూర్చి చర్చించడం సరికాదు. ఈ విషయాలను ఆర్థికసభ్యునితో చర్చిస్తాను. కాని మీరు ఈ సమస్యను విశాలదృష్టితో చూడాలి. మేము ఈ విషయాలలో సహకార దృష్టితో మెలగాలని కోరుతున్నాము. ఎన్ని విభేదాలున్నా కలిసిమెలసి పనిచేయాలనుకున్నాము. మీరేదైనా చక్కని సలహా ఇస్తే ఆర్థికసభ్యుడు స్వాగతమిస్తాడని నమ్ముతున్నాము.

"దేశానికి నష్టమవుతుందని మీరేదైనా సూచిస్తే ఆయనేదైనామార్గం ఆలోచిస్తాడు. కాని, ఈ ప్రభుత్వంకాని, అటుదూరాని ఏ సభ్యులుకాని పరిశ్రమలకు నష్టంకలిగిస్తారనుకోవడం తప్పు. మేము పరిశ్రమలకు, ఉత్పత్తి అభివృద్ధికి అవకాశాలు, ప్రోత్సాహాలు కల్పించాలని కోరుతున్నాము. ప్రజాభిష్టానికి వ్యతిరేకంగా ప్రవర్తించము. [illegible] ప్రభుత్వం ప్రజలకు దూరంగా [illegible] అయినా క్షేమ ఎన్నోఅంశాలను గమని[illegible] వలసి వుంటుంది.

"బడ్జెటులో చాలలోటు వస్తున్నది. [illegible] జీతాల కమిషన్ నివేదికవస్తే ఖర్చుకూడ [illegible] ఉంటుంది. ఇవన్నీ ఎలా పూర్తిచేయడ[illegible] ఇదంతా కొన్నేళ్ళకు భాయిదా వేయొచ్చు [illegible] కాని అది వికటకథనమవుతుంది. [illegible] అనసమస్యను తీర్చుకోవడం మంచిది. [illegible] అన్నిటిని మీరు గమనించాలి.

ప్లానింగు అవసరం

"ప్లానింగు కేంద్రప్రభుత్వానికి [illegible] చింది కాదనేవారు - భారత ప్రభుత్వ[illegible] కూడ చాలమంది ఉన్నారు. [illegible] అభివృద్ధి నానా ముఖాల జరగాలి. [illegible] ప్లానింగు కమిటీ ఈ విషయంలో [illegible] చేసింది. త్వరలోనే ప్లానింగు [illegible] ఏర్పాటు. ప్రభుత్వం [illegible]

(మిగతా 4 వ పేజీలో)

ప్రజాశక్తి
1947 మార్చి 5 : బుధవారం

కమ్యూనిస్టుఖైదీలు- కాంగ్రెసుప్రభుత్వ వైఖరి

పి. సి. జోషి ప్రకటన

అఖిలభారత కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి కామ్రేడ్ పి. సి. జోషి ఈ విధంగా ప్రకటిస్తున్నారు.

"వెల్లూరు జైలునుంచి వస్తున్నవార్తలు చాలా విషాదకరంగా వున్నాయి. మద్రాసు ఆర్డినెన్సుక్రింద అరెస్టుచేయబడిన 120 మంది కమ్యూనిస్టు దెటిన్యూలు 1940 బ్రిటీషువారి పాలన కాలంలో కాంగ్రెసు దేటిన్యూలకిచ్చిన సౌకర్యాలనే నేడు తమ క్కివ్వాలని కాంగ్రెసు ప్రభుత్వాన్నికోరారు. కానీ సరియైన సమాధానం ఇవ్వలేదు..."

శుభకార్యాల్లో గూడా పోలీసు నిషేధాలే!

ఏలూరు, మార్చి 3

ఏలూరు పట్టణంలో కమ్యూనిస్టు పార్టీ అభిమానులైన కిరువునారి ఇంట 1.3.47వ తేదీ వివాహసందర్భంలో ఏర్పాటుచేయబడిన వైజ్ఞానిక ప్రదర్శనాలు పోలీసు ఆక్టు 30 (2) 1861 క్రింద ఆపుచేయబడ్డాయి. ఈ ఆక్టు పెళ్ళిళ్ళకు వర్తించదని డి. యస్. పి. జారీ చేసిన ఆర్డరులో స్పష్టంగా చెప్పబడినప్పటికీ కమ్యూనిస్టు అభిమానులు గనుక ఆ యింటివారు వైజ్ఞానిక ప్రదర్శనాలు ఏర్పాటుచేయ కూడదన్నారు స్థానిక పోలీసు అధికారులు. ప్రజా ప్రభుత్వపు పాలనలో పోలీసు అధికారుల అహం యిలా పరవళ్ళు తీస్తుంది.

మలబారు దురంతాలపై విచారణ జరపాలి

రాష్ట్ర మహిళాసంఘ అధ్యక్షురాలి ప్రకటన

బెజవాడ, ఫిబ్రవరి 28

యస్. ఐ. రైల్వే కార్మికులు నిర్దోషులు

జైల్లో వున్న వ్యక్తిపైనదే తిరిగి అరెస్టువారంటు

మద్రాసు పోలీసుల అసంతృప్తి

ఈబిల్లు జాతీయోద్యమానికి దెబ్బ శాసనసభ్యులు తోసివేయాలి

ఆర్డినెన్సుపై కాంగ్రెసునాయకుల హెచ్చరిక

కదిరి, ఫిబ్రవరి 20

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సభ్యులు శ్రీ వై. పాపిరెడ్డిగారు యిలా వ్రాస్తున్నారు.

ఈ ఆర్డినెన్సు వల్ల బాధించే దెవరు? ఆర్డినెన్సు కమ్యూనిస్టులకే గాదు స్వాతంత్ర్య ప్రజాహక్కులకై పోరాడే ప్రతి పౌరునికి విరుద్ధమయినది. కావున వెంటనే యీ ఆర్డినెన్సును ఉపసంహరించుకొని కమ్యూనిస్టులను విడుదల చేయవలసినదిగా కోరుచున్నాను.

అనంతపురంజిల్లా కాంగ్రెసు సభ్యుడు

అనంతపురం, ఫిబ్రవరి 28

అనంతపురంజిల్లా కాంగ్రెసు కమిటీ సభ్యులు, జిల్లా ఆహారకమిటీ సభ్యులైన హరిజన పసులూరు ఎరికలప్పగారు ఈ క్రింది ప్రకటన చేస్తున్నారు.

...గార్లు క్రింది ప్రకటన చేస్తున్నారు:

ఈ శాసనం మూసవుని ఎదీన ఖౌరసత్వాలను మంటగల్పుతుంది. ఇది స్వాతంత్ర్య వుద్యమానికే గొడ్డలిపెట్టు. గత పవిత్ర చరిత్రకు తీరని కళంకం. ప్రజాశాంతిని భగ్నపరచే వర్గాలను అదుపులో పెట్టటానికి యీ నాడున్న శాసనాలే చాలు కాని జాతీయోద్యమాన్ని కళంకపరచే, స్వాతంత్ర్య పోరాటాలను కుంటుపరచే యీబిల్లును, రేపు సమావేశం కాబోయే శాసనసభ రద్దు చేయాలని కోరుతున్నాం. శాసనసభాసభ్యులు ప్రజా నాయకులుగా తమ కర్తవ్యాన్ని గుర్తిస్తారని ఆశిస్తున్నాం.

వెలుగోడు కాంగ్రెసు, లీగు నాయకులు

రేపల్లె తాలూకా కాంగ్రెసు నాయకులు

కర్నూలుజిల్లా కాంగ్రెసు సభ్యుడు

కంభం, మార్చి 1

కర్నూలుజిల్లా కాంగ్రెసు సభ్యుడు, కంభం గ్రామ పంచాయితీకోర్టు అధ్యక్షుడూ అయిన కె. రామకృష్ణారెడ్డిగారు క్రింది ప్రకటన చేస్తున్నారు.

"కరడుగట్టిన సామ్రాజ్యవాదము నాటి..."

కర్నూలుజిల్లా విద్యార్థి యువజన నాయకులు

బందరు తాలూకా కాంగ్రెసు మాజీ కార్యదర్శి

లేఖలు

ప్రకాశం పంతులుగారి కమ్యూనిస్ట్ వ్యతిరేకత

కారుమంచి మోలపల్లెపై ఒంగోలు ... సులు జరిపిన విచక్షణా రహితమైన ... ప్రజాశక్తిపాఠకులందరకు తెలిసినవిషయమే. ఫిబ్రవరి 21వ తేదీ ప్రధాని ప్రకాశం పంతులుగారు ఒంగోలువచ్చినపుడు మా ... తరఫున మేము చెప్పుకొనుటకు వెళ్ళాము. మేమిద్దరమూ కమ్యూనిస్టులమని ... కాని మేమిచ్చే స్టేటుమెంటు తీసికొన... మా పల్లెకేసుకు ముఖ్యకారకులైన ... లమ్మలువచ్చి కమ్యూనిస్టులదాడి ... కుండా వున్నాం కమ్యూనిస్టుపార్టీవాళ్ళు ... పల్లెకు అండగావుండి నడుపుతున్నారు ... చెప్పే విషయం శ్రద్ధగావిని పోలీసుసర్కిల్ యిన్స్పెక్టరుకు యీ విషయాలన్నీ ... పెట్టమని చెప్పారు. ఈ పంతులమ్మలు ముగ్గురు నైతికంగా, సాంఘికంగా పతనమైన స్త్రీలు. ఈలాంటి పంతులమ్మలు యిచ్చిన తప్పుడు సాక్ష్యాన్ని ఆధారంగా తీసుకొని మా సాక్ష్యాన్ని వినకుండా ప్రకాశంపంతులు గారు సర్కిల్ యిన్స్పెక్టరుతో "నీవు ఇంత వరకు ఆ హరిజనులమీద ఏమిచర్య తీసుకున్నావు? నీవెందుకు జామీను యిచ్చావు?" అని అన్నారు. చివరకు జామీను యివ్వడం కూడా ప్రకాశంగారి దృష్టిలో తప్పయింది. "నీవేమిచేస్తున్నావు కారుమంచిలో కమ్యూ..."

...

కారుమంచి, 25.2.47 మేడికొండ వర్ధయ్యచౌదరి, మేడికొండ కొండయ్యచౌదరి

కృష్ణాజిల్లా డి.బి.బి. అక్రమచర్యలు

—ఒక ఉపాధ్యాయుడు

జమీందారీ దురాక్రమణ దిర్వ్యాంగా సాగిపోతున్నది

జమీందార్లకు ప్రకాశంగారి పోలీసుల అండ!

పెదప్రోలు, ఫిబ్రవరి 27

అనాదినుండి పెదప్రోలు గ్రామంలో రైతుల హక్కు క్రమములో వున్నటువంటి 7 చెరువుల్ని చల్లపల్లి జమీందారుఆక్రమించు కొనుటకు ప్రయత్నము చేయుచున్నారు. గత సంవత్సరం చెరువుల పాటపాడినట్లుగా రికార్డు సృష్టించుకొని గ్రామములో కొందర్ని లోబరచుకొని చేపలు పట్టించడానికిప్రయత్నం చేయగా దానిని రైతులు ప్రతిఘటించి చెరువుల హక్కులను కాపాడుకొన్నారు. అదే పూర్వరూపములో వలలెత్తుకొని బోయినారని 4 గురు రైతులపై అవనిగడ్డ కోర్టులో కేసు పెట్టగా అదికొట్టివేయబడింది. ఈసంవత్సరం మరల జమీందారు చెరువుల ఆక్రమించు కొనుటకు కుట్రలువన్ని రిజర్వుగ్రామము లోనికి తీసికొనివచ్చి హడావిడి చేయించారు. తర్వాత 22.2.47 తేది రాత్రి షుమారు 8 గంటలకు ఎ. డి. యస్. పి. సర్కిల్ ఇన్స్పెక్టరుగార్లువచ్చి, విచారించారు. గ్రామస్తులు యావన్మంది ఏడు చెరువులూ మా గ్రామానివేననీ, జమీందారునకు ఎట్టి హక్కులేదని రైతులు వినిపించినారు...

...సత్యనారాయణగార్లు ఈ క్రింది ప్రకటన చేయుచున్నారు :

జమీందారీ ల్యాండు రెవిన్యూబిల్లు, జమీందారీ విధానం రద్దు బిల్లులు వస్తున్నాయనే ఆదుర్దాలో దీపం వుండగానే యిల్లు చక్కబెట్టుకోవాలనీ మునగాల జమీందారుఎస్టేటులో వున్న చెరువులో తుమ్మలను విరివిగా అమ్మటం ప్రారంభించారు. అప్పుడే కారువాయి గ్రామంలో వున్న తుమ్మలను 11 వందల రూపాయలకు అమ్మినాడు; కలికోవ చెఱువులో 85 చెట్లు అమ్మాడు. పరగణాలో వ్యవసాయ పరికరాలకు ఆధారం తుమ్మచెట్లే. ఈ తుమ్మచెట్లు అన్నీ కొట్టివేస్తే ఎస్టేటులో వున్న రైతులవ్యవసాయం పూర్తిగా కుంటుపడుతుంది.

వంటచెఱుకు మాత్రమే ఎస్టేటు అడవిలో దొరుకుతుంది. రాబోయే ల్యాండు రెవిన్యూ బిల్లుకు నిబంధనలకు వ్యతిరేకంగా సాము యయక రూములైన చెఱువు లోదట్టులోని తుమ్మలను జమీందారు అమ్మకుండా ప్రభుత్వము వెంటనే అరికట్టి, పరగణా రైతుల...

జయంతిలో 144 సెక్షన్

తుమ్మచెట్ల అమ్మకం

లంచగొండి ఉద్యోగిని తొలగించాలి

ఆహారకమిటీలో తీవ్రచర్చ

నర్సారావుపేట, ఫిబ్రవరి 28

నర్సారావుపేట తాలూకా ఆహారకమిటీ సమావేశం తాలూకా ఆఫీసులో జరిగింది. తాలూకా సప్లయి ఆఫీసరు లంచగొండి అయినందున అతన్ని ఉద్యోగంనుండి తొలగించాలని ఒక సభ్యుడు పెట్టిన తీర్మానంపై తీవ్రంగా చర్చజరిగింది. కాని ఏ నిర్ణయానికీ రాకుండానే వచ్చేసమావేశానికి చర్చవాయిదా వేశారు.

నూలు రేషన్ కార్డులు యిప్పటికీ వ్యక్తుల ద్వారా పంచడం సాగుతున్నందున తాలూకాలో కొంత మంది వ్యక్తులు లంచాలు సంపాదించడానికి వీలుచిక్కుతున్నందున గ్రామ ఆహారకమిటీల ద్వారానే కార్డుల పంపకం చేయించాలని అధికారులను కోరుతూ తీర్మానించారు.

కొబ్బరికాయలపర్మిట్లు

చిన్నవర్తకుల బాధలు

కొత్తపేట, ఫిబ్రవరి 20

తాలూకా రైతుసంఘ అర్గనైజరు యస్. సూర్యనారాయణగారు ఇలా వ్రాస్తున్నారు :

జిల్లా నుండి జిల్లాకు కొబ్బరికాయ ఎగుమతికి పర్మిట్లు ఉండాలి. రాబోయే తాలూకా నుండి బెజవాడకు పర్మిట్లు కావాలని చిన్న వర్తకులు తాశీల్దారునుకోరినా సకాలంలో యివ్వకుండా తిప్పుతున్నాడు. ప్రభుత్వం వెంటనే కలుగచేసికొని చిన్నవర్తకులబాధలు...

కొత్త సహకార సంఘాల డైరెక్టర్లను ఎంచడంలో మంత్రిపక్షీయుల జోక్యం

రిజిస్ట్రేషన్ అధికారి లొంగుబాటుపట్ల ఆరుగొలను సంఘంవారి నిరసన తీర్మానం

అధికారుల నిర్బంధ ధాన్య సేకరణ

'మన వాక్కులు సాధించు సమ్మెకైనా సిద్ధపడాలి'

కృష్ణాజిల్లా ఉపాధ్యాయ సభలో ప్రసంగాలు

బెజవాడ, మార్చి 3

యీనెల 2 వ తేదీన ప్రథమ కృష్ణాజిల్లా ప్రాథమికోపాధ్యాయ మహాసభ బెజవాడ లక్ష్మీటాకీసులో గుడివాడ హైస్కూల్ హెడ్ మాస్టరైనశ్రీ బి. శేషాచార్యులు బి. యె. యల్. టి. గారి అధ్యక్షతను జరిగింది.

యీ మహాసభకు 9 తాలూకాలనుండి షుమారు 1000 మంది ఉపాధ్యాయులు హాజరైరి. 60 మందికి పైగా ఉపాధ్యాయినులు కూడ పాల్గొన్నారు.

అధ్యక్షోపన్యాసం

అధ్యక్షులు శ్రీ బి. శేషాచార్యులుగారిలా ఉపన్యసించారు :

"దేశాభ్యుదయానికి, బాలబాలికలను భావిపౌరులుగా చేయుటకు ఉపాధ్యాయులే కారకులు. అన్ని స్కీములకు ఖర్చు పెట్టుటకు డబ్బు ఉన్నదిగాని ఉపాధ్యాయులకు జీతములు పెంచమని అడిగేవారికి ప్రభుత్వముడబ్బులేదంటూ సాకులుచెప్పుతున్నది. ఇది మనిషిని మారేడుకాయ చేయుట అని తీవ్రంగా ఖండించారు..."

ఇతర ఉపన్యాసాలు

విషయ నిర్ణయసభ

తీర్మానాలు

...ఒక నెల ప్రసూతి అవకాశం ... సెలవులు యివ్వాలి.

(5) పట్టణములలో ఉపాధ్యాయులకు ... రేషన్ కార్డులు వ్రాయించవలెను.

(6) కరువుభత్యం ఇవ్వవలెనని ... మంది ఇవ్వవలయునని, ... మంది రిలీఫ్ వందు ఇవ్వాలని ... వించారు.

(7) ప్రాథమిక పాఠశాలలో ... విద్యార్థి ఉన్నత పాఠశాలలలో చేరుటకు ప్రవేశ పరీక్ష లేకుండా ... ఆధారముచేసికొని చేర్చుకొనవలెను.

(8) సమ్మె బ్యాలెట్ తీసుకొనగా పోలయినఓట్లలో 75% అనుకూలంగా ... అని తీర్మానించారు.

ఇంకా కొన్ని తీర్మానములను ...

కార్యాచరణ కమిటీ

తరువాత తాత్కాలికంగా అన్ని ... కాలలో అన్నిరకముల పాఠశాలల ... 30 మందితో కూడిన యాక్షన్ కమిటీని ...

జీవితహక్కులకై ఉపాధ్యాయుల ఆందోళన

నిర్బంధాలు న్యాయమైన ఉద్యమాన్ని అణచలేవు

'తేభాగా' ఉద్యమంపై బెంగాల్ కమ్యూనిస్టు నాయకుని ప్రకటన

కలకత్తా, మార్చి 1

ఫిబ్రవరి 28న శాసన బెంగాల్ అసెంబ్లీలో మాట్లాడుతూ ప్రధాని కమ్యూనిస్టులపై చేసిన నిందారోపణలను ఖండించి బెంగాల్ కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి కామ్రేడ్ భవానీసేన్ ఈ దిగువ ప్రకటన చేస్తున్నారు:

"కమ్యూనిస్టులు రైతులను రెచ్చగొడుతున్నారని చెప్పేమాట పోలీసులు, జమీందార్లు రైతులపై చేస్తున్న దురంతక చర్యలను కప్పిపుచ్చేటందుకై చెప్పినమాట మాత్రమే. వేలకొలది రైతులు తమ్ము ఎదిరిస్తూంటే పోలీసులు 'ఆత్మరక్షణ'కు కాల్పవలసి వస్తూందని చెప్పారు. ఒక నిష్పాక్షిక కమిటీద్వారా విచారణ చేయించి తన మాటను నిరూపించుకోగలరా అని నేను సవాల్ చేస్తున్నాను.

"మహిషాదల్‌లో పోలీసు దౌర్జన్యాలను గురించి బాధ్యతగలవారెందరో ప్రకటించారు. అవి నిజంకాదని ప్రధాని ప్రకటించలేదు. వాటిని గురించి తన ఉపన్యాసంలో తడవలేదు. పైగా రైతులు దౌర్జన్యం చేస్తున్నారంటున్నారు. దినాజ్‌పూర్, మైమన్సింగ్ మొదలగు జిల్లాలలో పోలీసులు ఇళ్ళలోదూరి హత్యాకాండ నడుపుతూండడంచేత రైతులు పుద్రిక్తులయ్యారు. ఆయా జిల్లాలలోకి ప్రజారక్షణ దళాలను. రిలీఫ్ దళాలనుకూడా ప్రభుత్వం వెళ్ళనివ్వడంలేదు.

"ప్రధాని దీర్ఘోపన్యాసంలో రైతులు కోరుకుంటున్న 'తేభాగా' గురించి ఒక్క మాటకూడా చెప్పలేదు. 'వర్గదార్ బిల్లు' (రెండువంతులు రైతుకు, ఒకవంతు భూస్వామికి ఇవ్వాలని నిర్ణయిస్తూ బిల్లు) ప్రకటించినప్పుడు రైతులలో కోరిక న్యాయమైనదేనని ప్రధాని ఒప్పుకున్నారు. ఆ బిల్లుకూడా ఏమయింది? జమీందార్లకు ఈబిల్లు ఇష్టంలేదు. అందుచేత వారు ప్రధానిపై ఒకవైపున బెదిరించి, మరోవైపున బేరసారాలకు రైతులచేత ఒప్పించడానికి నిర్బంధాలు ప్రయోగిస్తున్నారు. ఆ బిల్లును గురించి ప్రధాని మాట్లాడడేమి? బిల్లును శాసన సభలో ప్రవేశపెట్టకుండా ఆలస్యం చేయడంద్వారా ఆయనయే రైతులలో ఉద్రేకం, అలజడి కలిగిస్తున్నారు.

"రైతులు తాము పండించిన పంటను తమ కళ్ళాలలో మార్చుకొనేందుకు తీసుకువెళ్ళడం దోపిడీయనీ, అరాజకం అనీ ప్రధాని అంటున్నారు. రైతుల ధాన్యం జమీందార్లు పట్టుకుపోవడం చట్టవిరుద్ధమేనా? రైతులు జమీందారుకు మూడోవంతు పంట ఇవ్వడానికి సిద్ధముగా వున్నారు. జమీందార్లు పోలీసుల, గూండాల సాయంతో రైతుల పంటలు, అస్తులు కొల్లగొడుతున్నారు. దీనికి ప్రధాని ఏమంటారు?

"తేభాగా ఉద్యమంలో న్యాయంవుంది. జమీందారీ దౌర్జన్యంనుండి ఆత్మరక్షణకై హిందూ-ముస్లిం రైతాంగం సమిష్టిగా ఆ ఉద్యమంలో పాల్గొంటూంది. అటువంటి ఉద్యమంలో రైతులకు సహాయం చేస్తున్నందుకు కమ్యూనిస్టులం గర్వపడుతున్నాము. నిర్బంధ విధానం సత్యాన్ని మరుగుపరచలేదు. ఇంకేనా ప్రధాని ప్రజాంతరంగాన్ని విలువపరచడం ఉచితం.

"ప్రభుత్వ సైన్యాధికారులు వ్యవహరిస్తూంటే ఒక్కసారి ఆ ప్రదేశాలకుపోయి చూసిపుంటారు. కాని, అదార్యకమ మరచి పోలీసు రిపోర్టులపై నిజాన్ని మరుగు పరుస్తున్నారు.

"నేడు రైతులు, దౌర్జన్యాలకు విరుద్ధంగా పోరాడుతున్నారు. వారిని నిర్బంధ విధానంతో అణచి వేయాలని ప్రధాని తలపెడుతున్నారు. ప్రజలపై పోలీసులను నిర్బంధ విధాన పిడికిటిలో పెట్టడానికి బదులు 'తేభాగా' బిల్లును వేయుడి. న్యాయమైన కోరికలపై పోరాడుతున్న రైతాంగాన్ని నిర్బంధాలు అణచలేవు. దౌర్జన్యాలకు అరాజకానికి కారణమయిన పోలీసులను, జమీందార్లను శిక్షించండి."

ప్రజారక్షణచట్టంలో యూరపియన్ సవరణ అంగీకరించబడింది

మద్రాస్, మార్చి 3

సెలక్టు కమిటీ కొన్ని సవరణలుచేసి మద్రాసు ప్రజారక్షణ చట్టాన్ని అసెంబ్లీ ముందు పెట్టారు. దానిలో ముఖ్యంగా చెప్పదగిన సవరణను యూరపియన్ సభ్యుడు టౌన్ మాడిరావు.

సభవారితో సంప్రదించకుండా వారిని ఏ క్షణంలోనైనా నోటీసు ఇచ్చి సభనుండి తొలగించే అధికారం యజమానికుండదని యూరపియను సభ్యుడు సవరణ చేర్చారు. అది వెంటనే స్వీకరించబడింది.

అత్యవసర పరిశ్రమలలోని వారిని ఏ ప్రదేశమున్నా విడిచి పోకూడదని ఆజ్ఞాపించే అధికారం ప్రభుత్వానికిస్తూ మరొక సవరణ చేయబడింది.

"అవసరమైనప్పుడు సంపూర్ణ సమ్మెను ఏర్పరచే అధికారం ప్రభుత్వానికి వుందనే క్లాజును భాష్యం సూచనపై చేర్చారు.

ఈసూచనలతో ప్రజారక్షణ చేయడానికై అవసరమంటూ బిల్లును మద్రాసు మంత్రులు శాసనసభముందు పెట్టారు.

ప్రధానిపై విశ్వాసం లేని ఎమ్. ఎల్. ఏలు

చర్చలలో పాల్గొనరట

మద్రాసు, మార్చి 2

మద్రాసు ప్రధాని నాయకత్వంపై విశ్వాస రాహిత్యం ప్రకటించిన కాంగ్రెసు సభ్యులు కౌన్సిలులోను, అసెంబ్లీలోను కూడ బడ్జెట్ చర్చలలోను, ప్రజారక్షణ బిల్లుపై చర్చలలోను పాల్గొనరని తెలుస్తూంది.

ఆ విధంగా స్పష్టమైన ప్రకటన ఏదీ చేయకపోయినా, వారానిర్ణయానికి వచ్చారని "ఇండియన్ ఎక్స్‌ప్రెస్" తెలియజేస్తోంది.

కేసు కొట్టేసినా ఆర్డినెన్సుకింద అరెస్టు

తిరునల్వేలి, మార్చి 2

విక్రమసింగపురంలో ఎర్రజెండా యూనియన్ కార్మికులు 17 మందిపై పోలీసులు పెట్టిన దొమ్మి, హత్య కేసులలో విడుదల పొందిన శ్రీనివాసన్‌ను మద్రాసు ప్రజారక్షణ ఆర్డినెన్సుక్రింద మరల వెంటనే అరెస్టు చేశారు.

ఈ కేసులో దొమ్మి చేశారనే నేరంక్రింద ముగ్గురికి 2 ఏళ్ళు, ఒకరికి 4 ఏళ్ళు శిక్ష వేశారు. 13 గురిని నిర్దోషులని విడిచి పెట్టారు. వారిలో శ్రీనివాసన్‌ను డిటైన్ చేశారు.

ప్రజాశక్తి చందా వివరాలు

సంవత్సరం చందా	రు. 24-0-0
విడిపత్రిక	0-1-0
వారపత్రిక సంవ చందా	0-0-0
వారపత్రిక	0-3-0

నెహ్రూ ఉపన్యాసం

(మొదటిపేజీ తరువాయి)

ప్లానింగు సలహాసంఘాన్ని నియమించాము. వారు ఒక నివేదికనిచ్చారు. ఆ నివేదికను సమగ్రంగా త్వరలో సమాలోచిస్తాము.

"ప్రభుత్వం చాలప్రణాళికలను ఆలోచిస్తున్నది. భారతదేశంలో 'పవర్' (విద్యుచ్ఛక్తి, గాస్ వగైరా)ను ఉత్పత్తిచేయాలి. ప్రధాన పరిశ్రమలను పెంచాలి; ఇవిలేనిది మన పరిశ్రమల అభివృద్ధి షరుల మీద ఆధారపడక తప్పదు.

"భారత పరిశ్రమలను ప్రోత్సహించడమే ప్రభుత్వ విధానమని నా మట్టుకు నేను చెప్పగలను మన మనుష్యబలాన్ని సాధ్యమైనంత ఎక్కువగా ఉపయోగించజేయాలనే మా ఉద్దేశం. గృహ పరిశ్రమలకు, యంత్ర పరిశ్రమలకు పోటీ ఏమీలేదు.

ప్లానింగ్ రాష్ట్ర సమస్యగా ఉండరాదు

"వీటన్నిటికీ ప్లానింగు అవసరం. దామోదర్ లోయ స్కీము కావాలంటే కనీసం రెండు రాష్ట్రాలకది సంబంధించి ఉంటుంది. గంగాలోయ స్కీము కావాలంటే మూడు రాష్ట్రాలు అందులో చేరుతాయి. భారతదేశమంతా ఆర్థికవ్యవస్థను బాగుపరచాలి. అన్ని భాగాలలోను అభివృద్ధి జరగాలి. కాబట్టి ప్లానింగు కేవలం రాష్ట్ర సమస్యగా ఉండిపోరాదు.

"మనదేశ జీవన చిత్రంలో ఇమిడిపోగలిగితే భారతీయేతరులైన వర్తకులకు, పారిశ్రామికులకు కూడ మనదేశంలో స్థానముండవచ్చు.

"మన మే సమస్యనూ ప్రత్యేకించి చూడలేము. భారత సమస్యలు అంతర్జాతీయ సమస్యలతో కలిసిపోయినవి. అట్లీ బ్రిటిష్ అధికారం అంతమవుతుందని ప్రకటించాడు. ఇందుతో కొందరి సంకుచితదృష్టి వదిలిపోవాలి భూగోళరీత్యా, ఆర్థికరీత్యా మన దేశం ఇక ఆసియాకు కేంద్రం కాగలదు. ఆస్ట్రేలియా విదేశాంగమంత్రి ఆగ్నేయాశియా సమస్యలనుగూర్చి మాట్లాడాడు. ఈ విషయంలో అతను భారతదేశ సహకారాన్ని అపేక్షించాడు. ఈ ఆగ్నేయాశియా దేశాలు ఎన్ని రాజకీయ విభేదాలున్నా ఆర్థిక, రక్షణల విషయంలో సమాన విధానాన్ని అవలంబించాలి.

ఉత్పత్తిని అధికం చెయ్యాలి పంపకం సరిగా నడవాలి

"మన ముఖ్య తక్షణ కర్తవ్యం వస్తు ఉత్పత్తిని పెంచుట. మన సమస్యలు ఇందుతోనే పరిష్కారం కాగలవు. ప్రాజెక్టులు, రిజర్వాయర్లు, ఇరిగేషన్, హైడ్రో ఎలక్ట్రిక్ వర్క్సు మొదలైన వాటిగూర్చి మనకు చాల ప్రణాళికలున్నవి. ఇవన్నీ ఉత్పత్తిని అధికం చేస్తాయి.

"ఉత్పత్తి ఎక్కువయినా, న్యాయంగా సక్రమంగా పంపకం జరగకపోతే చాల తగాదాలు ఏర్పడతాయి.

కార్మికుల కోర్కెలు న్యాయమైనవి—కాని డబ్బులేదు

"కార్మికులు జీవిత ప్రమాణం ఎక్కువ గావాలని, జీతాలు హెచ్చాలని కోరుతున్నారు. సాధారణంగా చూస్తే యివి న్యాయమైన, సక్రమమైన కోర్కెలు. వీటిని ప్రత్యేకంగా సమాలోచిస్తే వినికాదని ఎవరూ చెప్పలేరు, చెప్పరు. జీవితప్రమాణం అధికం కావలసిందే. కాని ఇందుకు మనం డబ్బివ్వుకోవాలి. మనదగ్గరలేకపోతే మనం డబ్బివ్వలేము. ఇందుతో మన ఉత్పత్తి క్రమంగా స్తంభించిపోయింది.

"దురదృష్టవశాత్తు మన మొక నుడిగుండంలో పడ్డాము. జీతం కావాలనే న్యాయమైన కోర్కెలు సమ్మెకు దారితీస్తున్నవి. సమ్మెలు ఉత్పత్తిని తగ్గిస్తున్నవి. అందులో జీతం ఇచ్చేశక్తి తగ్గుతున్నది. ఇప్పుడు మనం ఎక్కువజీతాలివ్వవచ్చు. కాని ఇచ్చేశక్తి క్రమేణాతగ్గుతూ వస్తుంది.

కార్మిక, పారిశ్రామిక, ప్రభుత్వ ప్రతినిధులుకలిసి చర్చించాలి

"మనకు దొంగ్గుకడుపు వస్తున్నది. వీటన్నిటివల్ల లాభాలు, జీతాలుకూడ తగ్గిపోవచ్చు. కాబట్టి అందరూ ఎవరంతటవారు, లాభాలు దిపిడేండ్లు, జీతాలు అని ప్రత్యేకంగా తమ సంగతే ఆలోచించడం మానుకోవాలి. కార్మిక, పారిశ్రామిక, ప్రభుత్వ ప్రతినిధులు సమావేశమై నిర్మొగమాటంగా చర్చించుకొని ఒక మార్గం నిర్ణయించుకుంటారని ఆశిస్తున్నాను. పరివర్తన దశలో ఉన్న మనం ఆదర్శాలను, ఆచరణను వీలైనవానిని కలిపి ఒక మార్గాన్ని నిర్ధరించుకోవాలి.

"మనముందెన్నో దీర్ఘకాల ప్రణాళికలున్నవి. వ్యవసాయ పంచవర్ష ప్రణాళికను గూర్చి మనం మాట్లాడటం సరైనదే. కాని అయిదేళ్ళవరకు మనమింకేమీ చేయకపోతే లక్షలాది ప్రజలు ఆకలితో మాడిపోవలసి వస్తుంది. కాబట్టి మనం ఆహారధాన్యాన్ని దిగుమతి చేసుకోవాలి. అందుకు మనం డబ్బు ఇచ్చుకోవాలి. బలవంతంగా అందుకు డబ్బు మనమంచివసూలుచేస్తారు. మనఅవసరాన్ని వారు ఉపయోగించుకుంటారు.

"వీటిసన్నిటిని మీరు మనసులో ఉంచుకొని ప్రభుత్వ సభ్యులతో మాట్లాడి ఏదో ఒక దేశాభ్యుదయకరమైన పద్ధతిని తయారు చేయాలని కోరుతున్నాను."

చైనాను ఖాళీచేస్తామనే అమెరికా ప్రకటన బూటకం

'ఇజ్వెస్తియా' తీవ్ర విమర్శ

మాస్కో, మార్చి 2

సోవియట్ ప్రభుత్వ పత్రిక 'ఇజ్వెస్తియా' ఈ వేళ ఇలా ప్రకటించింది:

"చైనాలో మధ్యవర్తిత్వాన్ని ఇకమాను కొని అక్కడి తమ సేనలనన్నిటినీ వెనక్కి రప్పిస్తామని అమెరికా ప్రభుత్వం ఇటీవల ప్రకటించింది. ఈ ఉపసంహరణ కార్యక్రమానికి ఎందువల్లనో ఆగిపోయినట్లు కనబడుతూంది.

"టీన్‌ట్సిన్, టాంగ్‌కు సింగ్టావ్ నగరాలలోని అమెరికా సేనలను ఎందువల్లనో కదపలేదు.

"కొమింటాంగు ప్రభుత్వపు అంతర్యుద్ధ విధానాన్ని అన్నివిధాల బలపరచాలన్న తమ పంథా నిష్ప్రయోజనమైందని అమెరికా ప్రభుత్వం జనవరి 28న ఒక ప్రకటన చేసింది అయినప్పటికీ అంతర్యుద్ధానికి ఇంకా కొనసాగించడానికి అమెరికాప్రభుత్వం నిశ్చయించుకున్నట్లుంది కొమింటాంగు ప్రభుత్వానికి మావె, మోటారు లారీలు. యుద్ధ పరికరాల సప్లయిలతో అమెరికా నావలు టీన్‌ట్సిన్, టాంగ్‌కు రేవు పట్టణాలకు వస్తూనే ఉన్నాయి అమెరికా మిలిటరీ నిపుణులు కొమింటాంగు సేనలకు తర్ఫీదు ఇస్తూనే ఉన్నారు. ఆ సేనకు కావలసిన ఆయుధాలనన్నిటినీ సప్లయి చేస్తూనే ఉన్నారు."

సంప్రతింపులకిక అవకాశం లేకుండా కొమింటాంగు చర్య

నాన్‌కింగ్, మార్చి 2

ఇకముందు శాంతి సంప్రతింపుల కేలాంటి అవకాశం మిగల్చకుండా కమ్యూనిస్టులతో పూర్తిగా తెగతెంపులు చేసుకోవాలని చాంగ్-కై-షేక్ నిశ్చయించుకున్నట్లుంది. నిన్న ప్రధాన కార్యాలయ ప్రతినిధిగా నాన్‌కింగ్‌లో ఉన్న ఉద్యోగులను ... లతో సహా కమ్యూనిస్టు ప్రాంతాలకి పోవలసిందని కొమింటాంగు అధికారులు ఖచ్చితంగా తెలిపారు. వీరిని తీసుకుపోవడానికి అమెరికా విమానాలను సిద్ధంగా ఉంచారు.

కమ్యూనిస్టు ఉద్యోగులు, వారి కుటుంబాలు ఈ వేళ అమెరికా విమానాల్లో యెనాన్ వెళ్ళారు. షాంగై, చుంకింగ్, నాన్‌కింగ్ నగరాలనుంచి మొత్తం 167 మంది ... వెళ్ళడానికి ఏర్పాట్లు జరిగాయని అమెరికా అధికారులన్నారు. ఇదంతా మార్చి 7 కల్లా పూర్తి కావాలట.

జంగ్‌కు చౌ-ఎన్-లై తంతి

ఈ విషయమై కమ్యూనిస్టు నాయకుడు చౌ-ఎన్-లై జంగ్-కై-షేక్‌కు ఈ దిగువ తంతి పంపాడు:

"ఈ ఉత్తరువుకు బాధ్యులెవరో తెలుసుకోగోరుతున్నాము. ఇది మీరు చేసినదే అయితే అంతర్యుద్ధాన్ని తుదివరకు సాగించదలచినట్లు మీరు నిశ్చయించుకొన్నట్లు స్పష్టమవుతుంది. దేశాన్ని రెండుగా చీల్చడానికి, శాంతి సంప్రతింపులకిక అవకాశం లేకుండా చేయడానికి మీరు తెగించినట్లు భావించవలసి వస్తుంది.

"అలాకాకుండా, స్థానిక మిలిటరీ అధికారులే దీనికి కారణమయినట్లయితే, విచ్ఛిన్నకరమయిన ఇలాంటి విరుద్ధ చర్యను వెంటనే అరికట్టాలి."

లాభాల పన్ను తొలగించాలని ధనికవర్గం ఒత్తిడి

కేంద్రప్రభుత్వం బడ్జెటులో లక్షరూపాయలకు పైగా వచ్చేలాభంపై సొలుగోవంతు పన్ను విధించేసరికి ధనికవర్గం విలపించింది. ఇన్నాళ్ళ యుద్ధకాలంలో దొంగవర్తకము మూలంగాను, ప్రజల దుర్భరస్థితిని అవకాశంగా తీసుకొని కోట్లకొలది లాభాలు సంపాదించిన పారిశ్రామికులందరూ ఒకటై ఈపన్నును ఎలాగైనా తొలగించుకోవాలని తీవ్రంగా ప్రభుత్వంపై ఒత్తిడితెస్తున్నారు.

దాల్మియా, బిర్లాలాంటి వర్తక ప్రముఖులు ప్రకటనలవర్షం కురిపిస్తున్నారు. కలకత్తా, బొంబాయి, మదరాసు, సూరత్ మొదలైన చోట్ల స్టాక్‌ఎక్స్‌చేంజి మార్కెట్లను మూసివేశారు. ప్రభుత్వానికి తంతివార్త లంపుతున్నారు. ఢిల్లీ అసెంబ్లీలో కూడా ఈ ధనికవర్గ ప్రతినిధులు పరిశ్రమలకు ఆటంకమని సాకుచెబుతూ వ్యతిరేకిస్తున్నారు.

సంస్థాన ప్రజలకే సర్వాధికారాలు

సోషలిస్టుపార్టీమహాసభతీర్మానం

కాన్పూరు, మార్చి 3

అఖిలభారత సోషలిస్టుపార్టీ మహాసభ రెండవరోజున సంస్థానాల విషయమై ఈ దిగువ తీర్మానంచేసింది:

"మన స్వాతంత్ర్య పోరాటంయొక్క ఈ ప్రధానదశలో సంస్థానాలసమస్య ప్రాముఖ్యతకువచ్చింది. బ్రిటిష్ ప్రభుత్వం సార్వభౌమాధికారాన్ని వాదుకోవడం రెండు ప్రమాదాల్ని తెస్తుంది. ఒకటి భారతప్రజలలో ఐక్యతను భంగపరచడం. మాతన స్వతంత్ర భారతదేశంయొక్క కేంద్రాధికారాన్ని బలహీనపరచడం రెండోది. సంస్థానాలలో ప్రజలకే సర్వాధికారాలు వుండాలి. సంస్థాన ప్రజల అధికారాన్ని భంగపరచే ప్రయత్నం భారత ప్రజల ఐక్యత స్వాతంత్ర్యాన్నీ భంగపరుస్తుంది."

వెంటనే సంస్థానాలలో నరేంద్రులపాలన పోవాలనీ సంపూర్ణ పౌరస్వత్వాలు కావాలనీ, ప్రజలకుఅధికారం అప్పచెప్పాలనీ తీర్మానం కోరుతూంది.

రెండు రోజుల సభలోను ప్రధాన విషయాలు చర్చించారు. అనేకమంది నాయకులు ఉపన్యసించారు.

ఉపన్యాసాలలో ముఖ్యంగా కనబడింది సోవియటు వ్యతిరేకత. కమ్యూనిస్టు వ్యతిరేకత. ఐక్యతను గురించీ, ఐక్యపోరాటాన్ని గురించీ ప్రతినాయకుడూ చెప్పారుగాని, ఐక్యతకు మార్గము చూపలేదు. పోరాటానికి కార్యక్రమమూ ఇవ్వలేదు.

బ్రిటిష్ సామ్రాజ్య వ్యతిరేకంగా భారత రాజకీయ పక్షాలన్నీ ఏకమై దెబ్బతీయాలన్న పరమసత్యాన్ని గమనించక కమ్యూనిస్టు వ్యతిరేకతనే ప్రధానంగా ఉపన్యాసకులు వెల్లడించారు.

Edited, Printed & Published by Katragadda Rajagopala rao at the Prajasakti Press, Moghalrajapuram, Bezwada.

END OF ISSUE